# పంటలు నేలపాలు

- పూర్తిగా నష్టపోయిన రైతన్నలు

**సిద్దవటం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



గత మూడు రోజులుగా తుపాను ప్రభావం కారణంగా మండల పరిధిలోని మాచుపల్లి గ్రామ పంచాయతీ తురకపల్లె పంట పొలాల్లో వర్షపు నీరు భారీగా చేరడంతో చేమంతి, ఉల్లి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా రైతు విజయ భాస్కర్‌రెడ్డి శుక్రవారం మాట్లాడుతూ తుపాను ప్రభావం వల్ల చేతికొచ్చిన పంట వర్షపు నీటితో ఉల్లి, చామంతి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని మండల యంత్రాంగం పరిశీలించి న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఉద్యానవన అధికారి భరత్‌రెడ్డిని వివరణ కోరగా దెబ్బతిన్న ఉల్లి పంటను, చామంతి పంటల వివరాలు సేకరించామని విజయభాస్కర్‌రెడ్డి రైతు పంటల ప్రాంతాన్ని పరిశీలిస్తామన్నారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 19 అక్టోబర్ 2024


## భూ సమస్యల పరిష్కారం కోసం

## 18 నుంచి 30 రోజుల పాటు గ్రామసభలు

- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

**రాయచోటి, అక్టోబరు 18, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లాలో మొత్తం 470 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటి వరకు 138 గ్రామాలలో రీ సర్వే పూర్తి కాబడిందని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో భూ సమస్యలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించడమైందని ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించుటకు సిద్ధంగా ఉందని జేసీ తెలిపారు. ఈనెల 18 నుంచి ప్రారంభమై 30 రోజులు ప్రభుత్వ దినాలలో జరుపబడు తుందన్నారు. గ్రామాల్లో గ్రామ సభ జరుగు తేదీలను చాటింపు ద్వారా ముందస్తుగా తెలియపరిచి మండల తహసీల్దారు వవారి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దారు, మండల సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్లతో కూడిన బృందం గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో తమకు వచ్చిన సమస్యలను అధికారులకు అర్జీ ద్వారా విన్నవించుకొని సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు.

# డ్రైనేజీలపై అక్రమ కట్టడాలు కడితే చర్యలు తప్పవు





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీపై అక్రమ కట్టడాలు కడితే వారిపై చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రధాన రహదారిలో మార్నింగ్‌వాక్‌లో తిరుగుతూ డ్రైనేజీపైన అక్రమ కట్టడాలు కట్టడం వలన అధికవర్షాలు పడినపుడు వాటిని పరిశుభ్రం చేయించాలంటే మున్సిపల్ కార్మికులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కావున మున్సిపాలిటీ పరిధిలో కాలువలపై అక్రమ కట్టడాలు కట్టడం, షాపుల బోర్డులు ఉంచడం గాని జరిగితే జరిమానా తప్పదని పలువురు వ్యాపారులకు సూచించారు. ప్రజలందరి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేస్తున్నారని ఇందుకు ప్రజల ఎంతో అవసరమన్నారు. అలాగే కోటవీధిలో వాటర్‌ట్యాంక్‌కు సంబంధించిన వాల్ రిపేర్ ఉండడంతో విషయం తెలుసుకున్న కమిషనర్ అక్కడ మరమ్మతులు చేపట్టి అక్కడి పిచ్చి మొక్కలను పట్టణ ప్రణాళిక అధికారి సతీష్, తదితర సిబ్బంది వాటిని తొలగించారు. అలాగే పలువురికి నీటిని వృధా చేయరాదని సూచించారు. కుళాయిలకు నీరు వదిలినపుడు మున్సిపల్ సిబ్బంది ఆయా వీధులలో పర్యవేక్షించి నీటి వృధాను అరికట్టాలన్నారు. మున్సిపాలిటీకి వచ్చేనీరు తెలుగుగంగ ప్రాజెక్టు నుండి ముడినీరు వాటర్ ట్రీట్‌మెంటులోకి పంపింగ్‌చేసి అక్కడ ట్రీట్ చేసి క్లోరినేషన్ చేసిన సురక్షితమైన మంచినీటిని 20 కిలోమీటర్ల ద్వారా బద్వేలుకు అందించడం జరుగుతుందని అయితే కొంతమంది ఆ నీటి ని వృధా చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. తాగునీరు చివరి కుళాయి వరకు క్లోరిన్ ఉందో,లేదో చెక్ చేశారు. అక్రమ కుళాయి కనెక్షన్లను మున్సిపాలిటీ అనుమతితో సక్రమ కనెక్షన్లుగా మార్చుకుని సకా లంలో పన్నులు కట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు.

## సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చెన్నూరు, అక్టోబర్ 18, ప్రభాతవవార్త :**

సమాచర హక్కు చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి కె శ్రీదేవి అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారిణి కే.శ్రీదేవి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులతో సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యాలయం ఆవరణలో సమాచార హక్కుకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయడం జరుగిందని తెలియజేశారు. సెక్షన్ 7(1) ప్రకారం ధరఖాస్తు స్వీకించిన నాటి నుండి 30 రోజులలోపు దరఖాస్తుదారుడు ఏదైనా సమాచారం అడిగితే ఆ సమాచారిన్ని ఇవ్వాలని తెలియజేశారు. సెక్షన్8(1) ప్రకారం సమాచారం బహిర్గతం నుండి మినహాయించిన సమాచారం గూర్చి తెలియజేయడం జరిగింది. ఏదైతే దరఖాస్తుదారుడు సమాచారాన్ని అడిగినప్పుడు ఇవ్వకపోతే సెక్షన్19(1) ప్రకారం పై స్థాయి అధికారులకు అప్పీలు చేసుకోవాలని తెలియజేశారు. తమ సమస్యలపై దరఖాస్తుదారులు తగు సమాచార నిమిత్తం ఆయా కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని గడువులోగా తగు సమాచారం పొందే హక్కును పౌరులకు ప్రభుత్వం కల్పించిందని ఆమె సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించడం జరిగింది.

## ఎస్సార్ఐటీలో నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం




**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం(టెక్నో హాలిక్స్-2కె24) నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. బిటెక్ చదివే ప్రతి విద్యార్థి ఈ సింపోజియంలో పాల్గొనడానికి అర్హులని, వివిధ ప్రాంతాల కాలేజీల నుండి 639మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో ఈసీఈ, సియస్‌ఈ, సీఎస్‌ఈ-ఏఐఎంఎల్, ఈఈఈ, మెకానికల్, సివిల్ బ్రాంచిలకు సంబంధించి టాపిక్స్‌పై 1.పేపర్ ప్రజెంటేషన్-ఇద్దరు, 2.టెక్నికల్ క్విజ్-నలుగురు, 3.కోడింగ్ కాంటెస్ట్(పైథాన్/జావ/సి) ఈవెంట్స్ నిర్వహింపబడి ఎంపికైన ప్రతి బ్రాంచి వారికి మొదటి బహుమతి రూ.2వేలు, రెండవ బహుమతి రూ.1500, మూడవ బహుమతి రూ.1000 కాక పాల్గొన్న ప్రతి విద్యార్ధికి కన్సలేషన్‌బహుమతితో పాటు సర్టిఫికేషన్ ఇవ్వబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జేఎన్‌టీయూ అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ ఏ.సురేష్ బాబు న్యాయ నిర్ణేతలుగా, ప్రొఫెసర్ జీ.జయచంద్రా రెడ్డి(మెకానికల్), డా.ఎస్.కిరణ్ మరియు డా.ఆర్ ప్రదీప్‌కుమార్ రెడ్డి(సిఎస్‌ఈ), డాక్టర్ జీ.నాగేశ్వర్ రెడ్డి(ఈఈఈ), డా.బి.పి సంతోష్‌కుమార్(ఈసీఈ) వైయస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ-ప్రొద్దుటూరు మరియు రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటి ప్రొఫెసర్ డా.గౌస్ పీరాలు వ్యవహరించారు. ఈ సంధభ్భంగా ముఖ్య అతిధి ఏ.సురేష్ బాబు మాట్లాడుతూ బిటెక్ చదివే ప్రతి విద్యార్ధికి ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమైనదని, ఈ దేవిక ద్వారా వేర్వేరు కాలేజీ విద్యార్ధులు తమ నాలెడ్జ్‌ని షేర్ చేసుకోవాలన్నారు. చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో టెక్నాలజీపై యుద్ధం చేయాలని, అప్పుడే మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల 2019 నుండి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్‌డా.వెంకటేశ్వర రెడ్డి, హెచ్‌ఒడీలు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే గ్రామాభివృద్ధి సాధ్యం

**గోపవరం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

కూటమి ప్రభుత్వంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పలు గ్రామాలు అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో బాగంగా శుక్రవారం మండలంలోని ఎస్. రామాపురం, కొత్త రేకలకుంట ఎస్సీ కాలనీలో 20లక్షల అంచనా వ్యయంతో సిమెంటు రోడ్లను అలాగే రూ.2,30లక్షల వ్యయంతో గోకులాన్నిఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ మండల పరిధిలో మొదటి విడత ప్రాధాన్యత క్రమంలో సీసీ రోడ్డు పనులను కోటి 26లక్షలతో, డ్రైనేజీ పనులను 95 లక్షలతో మరియు గోకులం పనులను 54 లక్షలా80వేలతో పనులను జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మెటీరియల్ కాంపొండ్ కింద మంజూరు చేయడం జరిగిందని, అలాగే రెండవ విడతలో మరిన్ని నిధులు మంజూరు అవుతాయని అప్పుడు మిగతా పనులను చేపట్టి గ్రామాలకు నిజమైన పండుగ తీసుకొస్తామని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గోపవరం మండల పరిషత్ అధ్యక్షులు ధనలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు కలువాయి జయరామిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సి.వి.రామ్మోహన్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ ప్రసాద్‌రెడ్డి, రామానాయుడు, స్థానిక నాయకులు ఎంపీడీవో రామనాథరెడ్డి, పంచాయతీ రాజ్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణరెడ్డి, విస్తరణాధికారులు హసీనా, ఇంజనీఇరింగ్ అధికారులు శ్రీహరి, ఏఈఈ ఆర్‌డబ్ల్యుఎస్ అధనపు అదికారి విజయమ్మ, పంచాయతీ, కార్యదర్శులు డ్వాక్రామహిళలు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి నంగనూరు పల్లె గ్రామ కన్వీనర్ మేకల సుబ్బరామయ్య స్పష్టం చేశారు. శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నంగనూరు పల్లె గ్రామంలో 12లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే సిమెంట్ రోడ్డు నిర్మాణానికి టిడిపి నేతలు, అధికారులు కలిసి భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లుతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా పనులు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు తెలిసేలాగా పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసినట్లు వివరించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న గుర్రప్ప, నాగేష్, డీలర్ గుర్రప్ప, శావలి గంగయ్య, చాపాటి పెద్దపుల్లన్న, చిన్న ఓబులేసు, సిసింద్రీ, కాంట్రాక్టర్ నాగేష్, పంచాయతీ రాజ్ ఏఈఈ గణేష్, ఏపీఓ మహేశ్వర రెడ్డి, సైట్ ఇంజనీర్ సురేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిశోర్, పంచాయతీ కార్యదర్శి సూర్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన-యుఈఈయు

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్ల సమస్యల పరిష్కారం చేయకపోతే మూడు రోజుల్లో కార్యాచరణ ప్రకటించి ఆందోళనకు శ్రీకారం చుడతామని యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ స్పష్టం చేసింది. శుక్రవారం రాజంపేట యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాజంపేట డివిజన్ కమిటి సమావేశమైంది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈపిఎఫ్, ఈఎస్ఐ చట్టబద్ధంగా కట్టాల్సి ఉండగా గత 12 నెలలుగా కార్మికుల ఖాతాలో ఈపీఎఫ్ జమ చేయడం లేదని అన్నారు. ఈఎస్ఐ కట్టకపోవడం ద్వారా కార్మికులు, వారి కుటుంబాలు అనారోగ్యం వచ్చి చూపించుకోవాలన్నా అవకాశం ఉండి కూడ జరగటం లేదన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే మూడు దఫాలుగా అధికారులను విన్నవించినా పరిష్కరించని నేపధ్యంలో ఆందోళన బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడుతూ కోడూరు సబ్ డివిజన్‌లో పది నెలలుగా, రెడ్డివారి పల్లె, బాలపల్లి ప్రాంతంలో సిబ్బందిని నియమించకుండా రెండు సబ్ స్టేషన్లు ఓపెన్ చేసి పక్క సబ్ స్టేషన్‌లో పనిచేసే కార్మికుల్ని వాడుకుంటూ పని ఒత్తిడి పెంచి భారం కల్పిస్తున్నారన్నారు. ఇలా చేయడం చట్టబద్ధం కాదని ఇకనైనా కొత్త సిబ్బంది నియమించుకోవాలని లేనిఎడల అతి తొందరలో రాజంపేట విద్యుత్ ఎదుట దశలవారీ పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి డి.సుధాకర్ మాట్లాడుతూ గతంలో ప్రతి ఒక్క సబ్‌స్టేషన్‌కి ఒక నైట్ వాచ్‌మేన్ ఉండేవారని, వాచ్మెన్ లేకపోవడం వల్ల చాలా ప్రమాదాలకు కార్మికులు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలపైన చొరవ తీసుకొని ప్రతి ఒక్క సబ్ స్టేషన్‌కు నైట్ వాచ్‌మేన్ ని నియమించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై అనేక సార్లు రాజంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి ఫిర్యాదు చేసిన సమస్యల కొలిక్కి రాకపోవడం వల్లే ఆందోళణకు సిద్ధం కావాల్సి వస్తోందన్నారు. సమావేశంలో యూనియన్ కోశాధికారి జి.చంద్రారెడ్డి, కమిటి సభ్యులు హేమ కుమార్ రాజు, సుబ్రమణ్యం, శ్రీనివాసరాజు, వేణుగోపాల్, ఉమామహేశ్వర్, శ్రీనివాసులు, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



## నూతన మద్యం దుకాణం వద్ద భూపేష్, ఆదీ వర్గీయుల మధ్య ఘర్షణ వాతావరణం



**ముద్దనూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

ముద్దనూరులోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన మద్యం దుకాణం వద్ద టిడిపి, బిజెపి వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. గత మూడు రోజుల నుండి నూతన మద్యం దుకాణాలు ప్రారంభోత్సవం కావాల్సి ఉండగా ఎన్డీఏ కూటమి వర్గాల మధ్య వర్గపోరుతో శుక్రవారం నూతనంగా మద్యం దుకాణం ప్రారంభించారు. అనంతరం ఆదినారాయణ రెడ్డి వర్గానికి చెందిన ఎంపీటీసీ లక్ష్మి కాతమ్మ, జడ్పీటీసీ సభ్యులు ఉమాదేవి ఆధ్వర్యంలో మహిళలు భారీ ఎత్తున షాపు వద్దకు చేరుకొని నిబంధనలకు విరుద్ధంగా షాపు ఏర్పాటు చేశారని తక్షణమే మూసేయాలని ఎస్ఐ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. స్థానిక మహిళలు జాతీయ రహదారికి 200మీటర్లు దూరంలో ఏర్పాటుచేయకుండా నిబంధనలకు విరుద్ధంగా షాపు ఎలా ప్రారంభిస్తారని నినాదాలు చేశారు. ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేయకూడదని ధర్నా చేస్తున్న సమయంలో టిడిపి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహణంపై వెళుతుండగా బిజెపికి చెందిన వ్యక్తులు దాడి చేశారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఇరువర్గాల వారిని చెదరగొట్టి గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ దస్తగిరి, యర్రగుంట్ల సీఐ నరేష్ బాబు, స్థానిక ఎస్ఐ మైనుద్దీన్, స్టేషన్ సిబ్బంది, ప్రత్యేక కేంద్ర బలగాలు పాల్గొన్నారు.



## పెట్రోల్ డీజల్‌లో నీళ్లు కల్తీ - నిలిచిపోయిన వాహనాలు

**రాజంపేట, అక్టోబర్ 18, ప్రభాతవవార్త :**



పెట్రోల్, డీజల్‌కు నిప్పు తగిలితే మండలు రేగుతాయ్ అదే మంటలపై నీళ్లు పోస్తే మంటలు ఆరిపోతాయ్ ఇవి రెండు కలిస్తే ఇందనాలతో నడిచే వాహనాలే నిలిచిపోతాయ్ ఇదే నయారా నకిలీ విక్రయాలు. ఇది ఎక్కడో కాదు రైల్వే కోడూరు పట్టణంలోని నయారా పెట్రోల్ బంకులో నీటి కల్తీతో డీజల్, పెట్రోల్ విక్రయిస్తున్న నకిలీ వ్యవహారం శుక్రవారం రోడ్డుకెక్కినట్లు తెలుస్తోంది. అక్కడ ఇందనం పట్టించుకున్న వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలిచిపోయి స్టార్ట్ కాకుండా పెయాయి. దీంతో కొంత మంది మెకానిక్కుల వద్దకు వెళితే ఇందనంలో నీళ్లు కలిశాయని చెప్పడంతో దాన్ని పసిగట్టేందుకు కొంతమంది వాహనదారులు పెట్రోల్ డీజల్‌లను ప్రత్యేక బాటిళ్లలో పట్టించుకోవడంతో అలసు రహస్యం బట్టబయలైంది. దీని విషయమై సంబంధిత యజమానిని ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తించినట్లు కూడా తెలిసింది, ఈ విషయమై సంబంధిత శాఖ సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేస్తే డియస్‌ఓ క్రింది స్థాయి సిబ్బందిని పంపి తాత్కాలింగా నిలిపి వేసి మళ్లీ కొద్ది సేపటికి యధాతదంగా విక్రయాలు నిర్వహించే ఏర్పాట్లు చేసి అధికారుల అవినీతి లీలలకు అద్దం పట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయమై పోన్ ద్వారా డియస్‌ఓను వివరణ కోరగా కష్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుకేందుకే తమ శాఖ ఉందన్నారు. నీళ్ల కల్తీతో పెట్రోల్ డీజల్ పట్టించుకుని నిలిచిపోయిన వాహనాలను పెట్రోల్ బంక్ యజయానిచే మరమ్మత్తులు చేయిస్తామని డియస్‌ఓ తెలిపారు.

## పల్లె పండగ కార్యక్రమం ద్వారా గ్రామాలకు మహర్ధశ

**సిద్దవటం, అక్టోబరు 19, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం పెద్దపల్లి పంచాయతీలో గోకులం షెడ్ నిర్మాణానికి తెదేపా సీనియర్ నాయకుడు పుత్తా రామచంద్రయ్య భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత లోకేష్‌బాబు ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం రూ.4500 కోట్ల నిధులతో 30వేల పనులకు గాను రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పల్లెనా ఘనంగా జరుగుతున్న పల్లె పండగ వారోత్సవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉపాధి హామీ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం నిజంగా చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీవో నరసింహులు, టెక్నికల్ అసిస్టెంట్ వేణు, పెద్దపల్లె ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య, ఉపాధి హామీ సిబ్బంది, సిద్దవటం టీడీపీ యూనిట్ ఇన్‌ఛార్జి పుత్తా శివానంద, మండల తెలుగు యువత అధ్యక్షులు పుత్తా సుధీర్ రాయల్, మాధవరం టీడీపీ యూనిట్ ఇన్‌ఛార్జి గూండ్ల నాగేంద్ర, బూత్ కన్వీనర్లు పుత్తా ఎల్లయ్య, శ్రీరామ్ బాలచంద్ర, దేరంగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు స్వచ్ఛందసంస్థలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిత్తూరుజిల్లాకు చెందిన పలమనేరు మాస్ స్వచ్ఛంద సేవా సంస్థ యాజమాన్యం సునంద, దేవదాసునాయుడుల కుమారుడు వంశీక్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా వెలుగుస్కూల్‌లో వృద్దులకు, పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వెలుగుస్కూల్‌లో వృద్దులకు, పిల్లలకు చేస్తున్న సేవల పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. వెలుగుస్కూల్ సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డిని వీరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వార్డన్ స్వీటీ, చిన్నారులు, వృద్దులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల రద్దుకు ప్రభుత్వం కుట్ర

### బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతంకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
మదనపల్లె మెడికల్ కళాశాల గుర్తింపు రద్దుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బహుజన సమాజ్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యవిధాన పరిషత్ మెడికల్ కాలేజ్‌లకు సంబంధించిన కౌన్సిలింగ్‌లో మదనపల్లె మెడికల్ కళాశాలను ఆప్షన్‌గా చూపించకపోవడం జరిగిందన్నారు. దీనిని బట్టి చూస్తే కళాశాల రద్దుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. మదనపల్లెలో మెడికల్ కళాశాల మంజూరు అయినపుడు రాష్ట్రంలో అనేక చోట్ల మెడికల్ కళాశాల మంజూరు అయిన నేపథ్యంలో ఏడాదిపాటు తరగతులు పూర్తి చేసుకొని రెండవ సంవత్సరంలో మెడికల్ కళాశాలలు నడుస్తున్నాయన్నారు. మదనపల్లె మెడికల్ కళాశాలలో ఇంతవరకు పూర్తిగా పనులు చేయలేదన్నారు. ఏడాది కౌన్సిలింగ్‌లో మదనపల్లె మెడికల్ కళాశాలకు స్థానం లేకపోవడతో ఇక్కడ ఉన్న ప్రొపెసర్లు బయట కళాశాలలకు బదిలీపై వెళ్ళడం జరుగుతోందన్నారు. ప్రైవేటు వ్యక్తులకు మెడికల్ కళాశాల అప్పచెప్పి కోట్లు దండుకునే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి మదనపల్లె మెడికల్ కళాశాల పనులు పూర్తి చేసి నేషనల్ మెడికల్ కమీషనర్ దగ్గర గుర్తింపు తీసుకువచ్చి తరగతులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణ, ఉదయ్, లక్ష్మీపతి, సంద్యా, శివప్రసాద్, నరేష్, ప్రశాంత్, ఆనంద్ పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో దసరా వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఎస్ఐ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్ఐ వెంకటసుబ్బయ్య పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ వెంకటసుబ్బయ్య, ఏఎస్ఐ హేమచలపతి, కిరణ్‌కుమార్, గంగిరెడ్డి, లోకేష్, శాంతకుమారి, హరిశంకర్‌రెడ్డి, రుద్ర, శ్రీనివాసులు, శ్రీనివాస, జ్యోతి, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి



**వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త ః**
పల్లె అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు వేంపల్లె మండల టీడీపీ కన్వీనరు రామమునిరెడ్డి అన్నారు. వేంపల్లెలోని బిడాలమిట్ట వీధిలో అభివృద్ధి పనులకు శుక్రవారం టీడీపీ మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు మహమ్మద్ సబ్బీర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, మండల అధికారులతో కలిసి ఆయన రూ.75లక్షల అంచనా వ్యయంతో సిమెంటు రోడ్లకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని వొమ్ము చేయకుండా గ్రామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ రెసిడెన్షియల్ కార్యక్రమాన్ని రద్దుచేయాలి

**బద్వేలు , అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ రెసిడెన్షియల్ కార్యక్రమాన్ని రద్దుచేయాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని జిల్లా డెమోక్రటిక్ పీఆర్‌టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించడం వలన ఉపాధ్యాయులు వారం రోజులపాటు కుటుంబాలకు దూరం కావడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ కార్యక్రమాన్ని మండల స్థాయిలో లేక డివిజన్ స్థాయిలో నిర్వహించాలని కోరారు.

## సర్పంచుల రెండు రోజుల శిక్షణా కార్యక్రమము

**వీరబల్లి, అక్టోబర్ 18,ప్రభాతవవార్త :**



మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నందు వార్డు సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమములో మండల విస్తరణాధికారి మరియు మండల అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మెదటగా ప్రారంబోత్సవం, పరిచక కార్యక్రమము పంచాయితీ రాజ్ చట్టం, గ్రామ సభలు, మీటింగులు, పర్యవేక్షణ గురించి చర్చించడమైనది. పారిశుద్ద్యం, ఘనవ్యర్తాల నిర్వహణ, సొంత ఆదాయ నిర్వహణ, త్రాగునీటి నిర్వహరణ, వీధి దీపాల ఏర్పాటు, మొదలగు విషయాలు గురించి అందరికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసురోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన



**పీలేరు, అక్టోబరు 18 ప్రభాతవార్తః**
ఆర్ఓబీ నిర్మాణంలో భాగంగా సర్వీసు రోడ్డు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎన్‌హెచ్ జేఈ ధనలక్ష్మీ స్థల పరిశీలన చేశారు. శుక్రవారం జేఈ పట్టణంలోని మదనపల్లె మార్గంలోని రైల్వే గేటు సమీపంలో పిల్లర్ నిర్మాణంలో భాగంగా వాహనాల రాకపోకల కోసం సర్వీసురోడ్డు వేయాల్సి ఉంది. ఇందుకోసం పీలేరు సర్వేయర్ అరుణ, వీఆర్వో శిల్ప ఉన్నారు. ఇప్పటికే వంతెన నిర్మాణానికి ఇరువైపుల బస్సుల రాకపోకలకు తాత్కాలిక సర్వీసు రోడ్డును ఏర్పాటుచేయడం జరిగింది. వంతెన నిర్మాణంలో భాగంగా గేటు సమీపంలో మరొక పిల్లర్ నిర్మించాల్సి ఉందని త్వరలో గేటుపై వంతెన నిర్మాణం పనులు కూడా చేపట్టాల్సి ఉండటంతో సర్వీసు రోడ్డు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. దీంతో వాహనాల రాకపోకలకు సౌకర్యంగా సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలి. ఇందుకోసం రైల్వే స్థలంతో పాటు ప్రయివేటు స్థలంలోని పక్కా భవనాలను తొలగించాల్సి ఉంది. అయితే మళ్లీ పక్కా భవనాలు తొలగిస్తే తాము నష్టపోతామని భవన యజమానులు ఆందోళనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారుల సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

**వీరబల్లి, అక్టోబర్ 18,ప్రభాతవవార్త :**



మండలంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే రహదారుల వద్ద స్థానిక ఎస్సై మోహన్ నాయక్ తన సిబ్బందితో కలసి శుక్రవారం సాయత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా వాహనాలను నడుపుతున్న వ్యక్తులకు లైసెన్సు, ఇన్సూరెన్స్, ఆర్‌సీల వంటి పత్రాలను తనిఖీ చేశారు. అవి లేనివారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా లైసెన్సులు, అలాగే వాహనానికి ఆర్‌సిలు, పర్మిట్లు, ఇన్సూరెన్స్ వంటివి ఖచ్చితంగా తమ వెంట ఉంచుకోవాలన్నారు. అలాగే ద్విచక్రవాహనాలు నడిపే వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్లు దరించాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడపరాదని అట్లు నడిపినా వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే ఆటోలు, ప్రైవేటు బస్సులు, నడిపే డ్రైవర్లు తప్పని సరిగా డ్రస్ కోడ్‌లు కలిగి ఉండాలని తెలిపారు. ఎవరైనాపై చర్యలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

**వీరబల్లి, అక్టోబర్ 18,ప్రభాతవవార్త :**



కూటమి ప్రభుత్వ సహకారంతో మండలంలోని మట్లి గ్రామ పంచాయితీ, ఆసాదివాండ్లపల్లొలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ సోమారపు నాగార్జునా చారి ఇటీవలే పంచాయితీ నిధులతో బోరు వేశారు. శుక్రవారం ఆ బోరుకు మోటారు బిగించి ఆసాదివాండ్లపల్లెకు నీటి ఎద్దడి లేకుండా చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగార్జునాచారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క గ్రామం కూడా త్రాగునీటికి గానీ, మౌళిక వసతులకు గానీ ఇబ్బంది పడకూడదన్నారు. ముఖ్యంగా దళిత వాడలు అభివృద్ధి కోసం కూటమి పార్టీ నడుం బిగించింది అన్నారు. గ్రామ పంచాయితీలో ఉన్న ప్రతి గ్రామానికి త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడడమే తన ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమమంలో వార్డు మెంబర్ ఆర్ లేకేష్, ఆసాదివాండ్లపల్లె వెంకటేశ్, గంగయ్య, కనితి వెంకట్రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు



**సిద్దవటం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీలపై అవగాహన కలిగి ఉండాలని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన సిద్దవటం మండల అభివృద్ధి కార్యాలయం సభాభవనంలో శుక్రవారం ఎంపీడీవో ఫణి రాజకుమారి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులకు గ్రామాల అభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీలో మీకున్న అధికారాలు ఏమిటో ముఖ్యంగా తెలుసుకోవాలని ప్రజల చేత ఎన్నుకోబడ్డ మీరు మీ విధి నిర్వహణ కర్తవ్యం ఏమిటో తెలుసుకోవాలని శిక్షణ కార్యక్రమాలు శుక్ర, శనివారాల్లో జరుగుతాయని ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీలపై అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు జరిగినప్పుడు గ్రామ సభ ఆమోదం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మెహతాజ్ యాస్మిన్, పంచాయతీ సెక్రటరీలు గ్రామ ఉపసర్పంచులు, వార్డు మెంబర్ సభ్యులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**చిన్నమండెం, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**
చిన్నమండెం మండలంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు, టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామం జల్లావాండ్లపల్లెలో నీటి సమస్య పరిష్కారానికి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నమండెం మండలంలో నీటి సమస్యతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని, దీంతో మంత్రి ఆదేశాల మేరకు చిన్నమండెం మండలంలో నూతన బోరు వేయడంతో నీరు పుష్కలంగా పడ్డాయన్నారు. దీంతో గ్రామంలోని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీల పాలనపై అవగాహన



**దువ్వూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీలలోని ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈసంధర్భంగా సభ్యులకు పంచాయతీల పరిపాలనలో వార్డు సభ్యుల పాత్ర వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సంధర్బంగా ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత శిక్షణలో 8అంశాలపై సభ్యులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో పంచాయతీలో సాధారణ పరిపాలన, పంచాయతీరాజ్ చట్టం, వాటి నిబంధనలు, పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, పంచాయతీ ఆస్థులు కాపాడటం, వీధి దీపాల నిర్వహణ, బిల్లుల చెల్లింపులు, సంక్షేమ పథకాల అమలుపై శిక్షణ ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ వీరారెడ్డి, వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మండలంలో ఎంపీ, ఎమ్మెల్సీ పర్యటన



**దువ్వూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిన్న సింగనపల్లె, ఇడమడక గ్రామాల్లో వైకాపా పార్టీ కార్యకర్తలు నిర్వహించిన కార్యక్రమాల్లో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డిలు పాల్గొన్నారు. చిన్న సింగనపల్లెలో వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ దస్తగిరి గృహప్రవేశ కార్యక్రమంలోనూ, అలాగే ఇడమడక గ్రామంలో నాగరాజు నిర్వహించిన గ్యార్మీ వేడుకలో పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వైకాపా పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మాజీ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రెండు రోజుల శిక్షణ



**యర్రగుంట్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**
యర్రగుంట్ల మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్ నందు ఉప సర్పంచ్‌లు మరియు వార్డ్ మెంబర్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించటం జరిగింది. అక్టోబర్(18-19) తేదీలో శుక్రవారం మరియు శనివారం రెండు రోజుల శిక్షణా కార్యక్రమమును కోర్స్ డైరెక్టర్ ఎంపిడిఓ సి.వెంకట రమణయ్య మరియు సహాయ కోర్స్ డైరెక్టర్ ఈఓపిఆర్డి ఎస్.రంతులయ్య అధ్యక్షతన గ్రామ పంచాయితీ విధి విధానాల గురించి సభ్యులకు చెప్పడం జరిగింది. మరియు ప్రభుత్వం వారు పంపిన పవర్ పాయింట్ ప్రజన్టేషన్ ద్వారా సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

## మానవ అక్రమ రవాణాపై గోడ పత్రాలు విడుదల చేసిన డీఎస్పీ



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**
పట్టణంలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా గురించి నిర్వహించబోయే వాక్ ఫర్ ఫ్రీడం కార్యక్రమానికి చెందిన గోడపత్రాలను డీఎస్పీ భక్త వత్సలం శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బైసాని సత్యనారాయణ, మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ అధ్యక్షులు మోరె లక్ష్మణ్ రావు, ప్రాణదాత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బచ్చల సునీల్, రోజా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు స్నేహ సేవా సమితి అధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, కృపా ఫౌండేషన్ నిర్వాహకురాలు సంధ్యలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా 19వ తేది శనివారం ఉదయం 11గంటలకు విజయకుమార్ కూడలి నుండి శివాలయం కూడలి వరకు నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## నియోజకవర్గంలో పరిస్థితులు చక్కదిద్దండి

### రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌కు వినతి

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**
రాజంపేట నియోజకవర్గంలో పరిస్థితులు గందరగోళంగా ఉన్నాయని వాటిని చక్కదిద్దాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు కలిసి తెలుగు తమ్ముళ్లు కోరారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళగిరిలో రాజంపేటలో ప్రస్తుతం నెలకొన్న వివిధ సమస్యల గురించి, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి నియోజకవర్గ అభివృద్ధి గురించి పలు విశయాలను రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మాజీ శాసనమండలి చైర్మెన్ అహ్మద్ షరీఫ్, సీనియర్ నాయకులు వర్లరామయ్యకి మరియు రాష్ట్ర నాయకులకు వివరించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధిపై దృష్టి సారించి సత్వర చర్యలు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరినట్లు రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు తెలిపారు.



### వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో

## గోపూజ సేవలు ప్రారంభం



**బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):**
కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ప్రాంగణంలో నిత్య గోపూజ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ఆలయఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, ఆలయ మేనేజర్ ఈశ్వరయ్యాచారి తెలిపారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ శాస్త్ర ప్రకారం హిందూ ధర్మ శాస్త్ర ప్రకారం గోపూజకు విశిష్ట స్థానం ఉందని, సకల దోష నివారణకు విశిష్ట స్థానం కలదన్నారు. ఇందుకనుగుణంగా ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ గోపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. గోపూజ పాల్గొనే వారు రూ.116లు చెల్లించి రశీదు పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి పవన్ స్వామి, సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

### :వాహనాల తనిఖీలో సీఐ రాజగోపాల్



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని సీఐ రాజగోపాల్ , అర్బన్ ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణలు తెలిపారు. శుక్రవారం వారు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువైందని వాహనదారులు రోడ్లపైన ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయానికి గురైతేఅలాంటి వారిపై చర్యలు చేపడతామన్నారు. తమ పోలీసు సిబ్బందితో కలిసి పలు ప్రధాన రహదారులలో తిరుగుతూ వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలు తోలే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు సంబందించిన రికార్డులను సరిచూసుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రికార్డులు సక్రమంగా లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. వాహనాలు తోలేటపుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అలాగే మైనర్‌లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. కావున వాహనదారులు పోలీసు నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. అలాగే ఆయా దుకాణాల వద్ద వాహనాలు నిలపరాదని, వీరితోపాటు ఆటోలు, తోపుడు బండ్ల వారు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారని కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించలన్నారు.

## ఉపసర్పంచ్‌లకు శిక్షణ



**గోపవరం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
మండలంలోని ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు ఒక్కో పంచాయతీ నుంచి (ఒక పురుషుడు, ఒక స్త్రీకి) రెండు రోజుల పాటు శుక్రవారం, శనివారాలలో శిక్ష ణా కార్యక్రమం ఎంపీడీవో రామనాథరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలలో పారిశుద్యం, వ్యర్థాల నిర్వహణ, తాగునీటి సరఫరా, బిల్డింగ్ ప్లాన్ నిబంధనలు, వీధి ద్వీపాలు, విద్యుత్ బిల్లుల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో హసీనా, పరిపాలనాధికారి పద్మావతి, శిక్షకులు నిఖిత, హేమయ్య, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## అమ్మాయి తలలో పేలా?



చదరువుతున్నా, నిద్రపోతున్నా కొంత మంది చిన్న పిల్లలు అసంకల్పితంగా తలను గోక్కుంటూనే ఉంటారు. పేల సమస్యే ఇందుకు కారణం. చిన్నారి మనస్వి జుట్టేమో ఎప్పుడూ నిర్జీవంగానే కనిపిస్తుంది. తల దువ్వుతుంటే చాలు చుండ్రు పొట్టులా రాలుతుంది. పిల్లల కురులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతుంటారు చాలామంది తల్లులు. అలాంటివారికోసమే ఈ చిట్కాలు.

**తడి లేకుండా..** ఆటపాటల్లో మునిగి తేలే చిన్నారులకు చెమట ఎక్కువగా పడుతుంది. పనుల ఒత్తిడో, తరవాత మాట వినరనే అనుమానమో చాలామంది తల్లులు.. తలస్నానం చేశాక తడి పూర్తిగా ఆరకుండానే రబ్బరు బ్యాండ్ పెట్టేస్తారు. ఇలా చేయడం వల్లా చుండ్రు ఇబ్బంది పెడుతుంది. జుట్టూ నిర్జీవంగా మారుతుంది. అలాకాకుండా జుట్టుని పూర్తిగా ఆరనిచ్చాక జడ వేయడం, రోజు విడిచి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయడం అలవాటు చేయాలి. ఇలా చేస్తే చుండ్రు దరిచేరదు.

**పేలు లేకుండా...** తలస్నానం చేయడానికి ముందు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేపనూనె కలిపి తలకు రాసి మర్దన చేయండి. అరగంటయ్యాక గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా వారినికోసారి చేస్తుంటే సమస్య దూరమవుతుంది. లేదంటే ఆముదం కొబ్బరినూనె మిశ్రమాన్నీ పట్టించొచ్చు. వేప, ఆముదంలో ఉండే రసాయనాలు, చేదు.. పేలు పారిపోయేలా చేస్తాయి.

**నిగనిగలాడేలా:** కొబ్బరినూనెలో పచ్చి ఉసిరి ముక్కలు, కాసిన్ని మెంతులు వేసి మరిగించండి. దీన్ని తలస్నానం చేయడానికి ముందు రాసుకోండి. అలానే శీకాయ, కుంకుడు కాయల్ని నీళ్లల్లో ఉడికించి రసం తీయండి. ఈ మిశ్రమాన్ని గాలిచొరని సీసాలో పోసుకుని నేచురల్ షాంపూలా వాడుకోండి. ఇవి బుజ్జాయి జుట్టుని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు నిగనిగలాడేలా చేస్తాయి.

## గొర్రెలకు నట్టల నివారణ



గొర్రెలకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో ఉచిత నత్తల నివారణ కార్యక్రమం పశువైద్యాధికారి లారెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గొర్రెలు మేకలకు టీకాలు వేయడం జరిగింది. డాక్టర్ లారెన్స్ మాట్లాడుతూ గొర్రెలు, మేకలు ఎదుగుదల, మేత బాగా వేయడం కోసం ఉచిత వ్యాక్సిన్‌వేయడం పుష్టిగా ఉండడం జరుగుతుందతన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి, ఏహెచ్ఎ నాగభూషణం, రైతులు పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో స్టాల్స్‌కు ధరఖాస్తు చేసుకోండి

### ఏడిఏ త్యాగరాజు



రైతుబజార్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
పట్టణంలోని రైతు బజార్‌లో స్టాల్స్ కావాల్సిన వారు ధరఖాస్తు చేసుకోవాలని మార్కెటింగ్‌శాఖ ఏడి త్యాగరాజు తెలిపారు. శుక్రవారం రైతు బజార్‌ను ఆయన ఉద్యానవన శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకొన్నవారికి రైతు బజార్‌లో స్టాల్స్ కేటాయించడం జరుగుతుందన్నారు. రైతులు కూడా రైతుబజార్‌కు వచ్చి కూరగాయలను క్రయవిక్రయాలు జరుపుకోవచ్చునన్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న రైతు బజార్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలోనే రైతుబజార్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

## ముఖ్యమంత్రి సమావేశంలో మదనపల్లె ఎమ్మెల్యే



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మదనపల్లె, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జరిపిన సమావేశంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. రాష్ట్రంలోని పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌చార్జ్‌లు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల అభివృద్దికి, ప్రజాసమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిసింది. అదే విధంగా త్వరలోనే చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలకు సంబంధించి కూడా చర్చించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ జనార్థన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## కల్తీ పెట్రోల్ బంక్‌పై చర్యలు చేపట్టండి



**రైల్వేకోడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**
రైల్వేకోడూరు పట్టణంలోని సిద్దేశ్వర థియేటర్ ఎదురుగా ఉన్న నయారా పెట్రోల్ బంకు నందు సగం పెట్రోలు సగం నీరుతో వ్యాపారం చేస్తున్నారని రైల్వేకోడూరు సిపిఐ నాయకులు పండుగోలమణి బృందం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ పెట్రోల్ ద్వారా వాహనాలు పూర్తిస్థాయిలో దెబ్బతిని పోతున్నాయని ఈ బంకు యజమాని పై కేసు నమోదు చేసి షాపును సీజ్ చేయాలని పండుగోళ మణి అన్నారు. ఈ షాపు యజమాని షాపు పెట్టిన రోజు నుండి కల్తీగానే పెట్రోల్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ఎన్నో మోటర్ సైకిళ్ళు నాశనం అయినాయని కొంతమంది ద్విచక్ర వాహనదారులు ఫిర్యాదు చేశారన్నారు. యదేచ్ఛగా కల్తీ పెట్రోల్ వ్యాపారాన్ని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. దీనిని సీజ్ చేయకపోతే ఉద్యమాలను లేవనెత్తుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ వాహనదారులు కార్మిక సంఘం బి కే యం నాయకులు రమణయ్య వెంకటేశు, నర్సింహులు, సుబ్బరాజు, గంగయ్య, సుబ్బరాయుడు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం



**పులివెందుల రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త :**
దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు తగ్గుముఖం పడతాయని పులివెందుల సీఐలు జీవన్ గంగనాథ్‌బాబు, హాజీవలీలు అన్నారు. పులివెందుల పట్టణంలోని స్వర్ణకారులతో శుక్రవారం వారు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన దొంగతనాలను నివారించుటకు, వాస్తవాలు తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. 100 నంబర్‌కు ఫోన్ చేసిన వెంటనే పోలీసులు బాధితుల వద్దకు చేరుకుంటారని, సీసీ కెమెరాల వల్ల నేరాల సంఖ్య అదుపులోకి వస్తుందని, దోషులను త్వరగా పట్టుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. కాబట్టి ప్రతి దుకాణం వద్ద స్వర్ణకారులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై నారాయణ ఎల్గొన్నారు.

## ఫ్యాకల్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అనీల్‌కుమార్‌రెడ్డి

**వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :**
ఏపీ ట్రిపుల్‌ఐటీలో ఉన్న రాజీవ్‌గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం కాంట్రాక్టు ఫ్యాకల్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఆర్.కె.వ్యాలీలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ బొజ్జా అనీల్‌కుమార్‌రెడ్డిని కాంట్రాక్టు అధ్యాపకులు ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు అధ్యాపకుల యొక్క సమస్యల పరిష్కారం కోసం పోరాడతానని కాంట్రాక్టు అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా నియమించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. అప్పటివరకు మినిమం టైంస్కేల్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరతామన్నారు.

## నెహ్రూ నగర్‌లో పల్లె పండుగ కార్యక్రమం



సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎంపిడిఓ

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్‌లో సిసి రోడ్డుకు శుక్రవారం ఎంపిడిఓ పి.రెడ్డయ్య, పిఆర్ఎఇ సుబ్రమణ్యం, జెఈ వెంకటపతి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్ నందు 120 మీటర్లు పొడవుతో 3 మీటర్లు వెడల్పుతో నాలుగు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పుడు జరిగే పని జనవరిలోపు పూర్తి అవుతుందన్నారు. దాదాపు 4500 కోట్లతో 25 రకాల పనులను చేయాలని నిర్ణయించారని, పల్లెల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, నీటి ఎద్దడి ఉన్నచోట బోర్లు, కరెంట్ మొదలగు పనులన్నీ రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.రంగారెడ్డి, కావలి ఆంజినేయులు, జానకిదు, చంద్రయ్య, సుంకర వెంకటరమణ, కట్టమీద ఆంజినేయులు, గంటా వెంకటకృష్ణ, పీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, వట్టికాళ్ల రమణ, మార్లవాండ్లపల్లె ఓబులేసు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారి కుటుంబానికి ఆర్థికసాయం

**వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :**



కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి రాషీదా కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. వేంపల్లె బిడాలమిట్టలోని చిన్నారి రషీదాను ఆటోఫైనాన్స్ మేనేజరు చాగలేటి వెంకటేష్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫయాజ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు నామా నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పెండ్లిమర్రి మండల కన్వీనరు మహబూబ్‌బాషాలు శుక్రవారం పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులు షేక్సునా, మహమ్మద్‌లకు రూ.21వేలు ఆర్థిక సహాయం అందించారు. వేంపల్లె బిడాలమిట్టలో నివాసం ఉంటున్న నిరుపేద మహమ్మద్ కార్పెంటర్ పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. చిన్నారి రషీదా పుట్టిన రెండేళ్ల నుండి కిడ్నీలు చెడిపోవడంతో డయాలసిస్ చేసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు.

## కరెంట్ ట్రూఅప్ ఛార్జిలు మోపవద్దు

**వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :**
కరెంటు ట్రూఅప్ ఛార్జిలు ప్రజలపై మోపవద్దని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచము.. ఇంకా తగ్గిస్తామని చెప్పారన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే జీవో 22ను రద్దు చేస్తామని ఎన్నికల సందర్భంగా టీడీపీ కూటమి హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినా జీవో 22 ను రద్దు చేయలదని, ట్రూ అప్ ఛార్జిల పేరుతో 2022-23కు రూ.8114 కోట్లు, 2023-24కు రూ.11826కోట్లు అదనపు భారం విద్యుత్ వినియోగదారుల మీద వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అధికారంలోకి వేస్త 20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిందన ఆనరు. 4 నెలలు దాటినా ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ పోస్టు 4నెలలుగా ఖాళీ ఉందని, అందువల్ల నోటిఫికేషన్లు, షెడ్యూల్లు విడు దల కావడం లేదన్నారు. అలాగే జీవో 56ను రద్దుచేసి ఎంఎస్ఎంఈ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడలోనే కొనసాగిం చాలన్నారు.

## వైకల్యం అనేది పెద్ద సమస్య కాదు

**వేంపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త :**



నిర్దిష్ట అభ్యసన వైకల్యం అనేది పెద్ద సమస్య కాదని, అలాంటి పిల్లల్ని గుర్తించి సకాలంలో ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇస్తే వారు కూడా సామాన్య విద్యార్థులతో పాటు చదువులో రాణిస్తారని ఎంఈవో1 జాఫర్ సాధిక్, ఎంఈవో2 స్టాలిన్ ఐజాక్‌లు అన్నారు. వేంపల్లెలోని భిత కేంద్రంలో శుక్రవారం డిస్లెక్సియా మాసోత్సవం సందర్భంగా డిస్లెక్సియా ఫర్ వాక్ అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవోలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19వ వరకు నిర్దిష్ట అభ్యసన వైకల్యం మీద నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవాల్లో భాగంగా మెయిన్‌స్కూల్, భవిత విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు యశోద, సుజాత, ఎంపీపీ పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి, సుకన్య, ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర ప్రమాదం

### ఆర్టీసి బస్సును ఢీ కొన్న బైక్ ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

**మదనపల్లె, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



అన్నమయ్య జిల్లా కురబలకోట మండలంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. ముదివేడు ఎస్ఐ దిలీఫ్‌కుమార్ కథనం మేరకు తంబళ్ళపల్లె మండలం మొలకవారిపల్లె పంచాయితీ చెట్లవారిపల్లెకు చెందిన యశ్వంత్‌కుమార్‌రెడ్డి(19), అజయ్‌కుమార్‌రెడ్డిలు(19)లు ద్విచక్రవాహనంలో మదనపల్లెకు ప్రైవేటు కళాశాలకు వెళ్ళారు. తిరిగి సాయంత్రం ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెలుతుండగా కురబలకోట మండలం దాదంవారిపల్లె వద్ద తంబళ్ళపల్లె వైపు వెలుతున్న ఆర్టీసి బస్సును వెనుకవైపున ఢీ కొనడంతో వారి ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం దెబ్బతింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పల్లె పండగలతోనే గ్రామాల సమగ్రాభివృద్ధి

**కలికిరి, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లెపండగ పంచాయతీ వారోత్సవాలతో గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందుతుతాయని ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు. శుక్రవారం చీకటిపల్లె పంచాయతీలో పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో శంకుస్థాపన చేయించారు. ఈ కార్యక్రమంలో చీకటిపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఏపీవో సుజాత, పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ అబీద్, పంచాయతీ కార్యదర్శి రెడ్డి రాజేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం



**కడప క్రైం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
విధి నిర్వహణలో వివిధ కారణాలతో మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబ సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన బెనిఫిట్స్, అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు గురించి, కుటుంబ స్థితిగతులు, బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్‌లు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో ఏవో జ్యోతి, సూపరింటెండెంట్‌లు తులసీరామ్, శ్రీనివాస్ నాయక్, సురేష్, ఆర్ఐ టైటాస్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నపై తమ్ముడి దాడి.. కేసు నమోదు

**కలికిరి, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
మండలంలోని గల్లవారిపల్లెలో వ్యవసాయ బోరు విషయమై అన్నపై తమ్ముడు దాడి చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై మధుసూదనాచారి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గల్లవారిపల్లెకు చెందిన పెద్దరెడ్డప్పకు ఆయన తమ్ముడు చిన్నరెడ్డప్పకు వ్యవసాయ బోరులో సంబంధం ఉంది. శుక్రవారం పెద్దరెడ్డప్ప వ్యవసాయ బోరు మోటారు వేసేందుకు వెళ్లగా ఆయన తమ్ముడు చిన్నరెడ్డప్ప ఈ బోరులో నీకు ఎలాంటి సంబంధం లేదని దాడి చేశాడు. దీంతో బాధితుడు పెద్దరెడ్డప్ప తమ్ముడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**కలికిరి, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
కలికిరి పంచాయతీలో శుక్రవారం ఎంపీడీవో భానుమూర్తిరావు పర్యవేక్షణలో కలికిరి పంచాయతీ ఇన్‌ఛార్జి సర్పంచ్ ఎల్లయ్య, కలికిరి పంచాయతీ ఈవో జి.అశోక్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరిగింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మురుగు కాల్వలు నిండి గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. దీంతో ఎంపీడీవో మండలంలోని పంచాయతీల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి ప్రజలు అంటురోగాల బారిన పడకుండా చూడాలని ఆదేశించడం జరిగింది. దీంతో అశోక్ తన సిబ్బందితో చెరువుముందరపల్లెలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయించి అలాగే మంచినీటి ట్యాంక్‌లు క్లోరినేషన్ చేయించడం జరిగింది. అనంతరం ఈవో కార్యదర్శి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ మేస్త్రి వెంకటముని, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బంది సంక్షేమమే పరమావధి

**కడప క్రైం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



గార్డు విధుల్లోని ఏఆర్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు శుక్రవారం సీలింగ్ ఫ్యాన్లు, బెడ్స్, వాటర్ డిస్పెన్సర్లు తదితరాలను అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడారు. పోలీసు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వర్తించి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా కృషి చేయాలన్నారు. మరింత సమర్థవంతంగా కృషి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌డీఎస్పీ మురళీధర్, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైలరెడ్డి, టైటస్, ఆర్ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీ (ఏఆర్)గా బాధ్యతలు చేపట్టిన రమణయ్య

**కడప క్రైం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



జిల్లా పోలీస్ శాఖ నూతన అదనపు ఎస్పీ(ఏఆర్)గా బి.రమణయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్‌వీ కృష్ణారావు ఇంటలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తిరుపతి జిల్లాలో అదనపు ఎస్పీగా ఏఆర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రమణయ్య కడప జిల్లాకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

## పలుచోట్ల అభివృద్ధి పనులకు పూజ



**ఓబులవారిపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
ఓబులవారిపల్లె మండలంలో పలు పంచాయతీలలో అభివృద్ధి పనులకు టీడీపీ యువ నాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి భూమి పూజ చేశారు. గత ప్రభుత్వంలో అంగన్‌వాడీ కేంద్రం అర్థాంతరంగా ఆగిపోవడంతో విషయం తన దృష్టికి రావడంతో వెంటనే రూ.10లక్షలు మంజూరు చేయించి ఆ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఓబులవారిపల్లె ముక్కవారిపల్లె తదితర పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణం పనులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిగమాల మల్లికార్జునరెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, కూటమి నాయకులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు రిఫ్రెషర్ శిక్షణ

**బద్వేలు రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్‌జీఎస్ఏ స్కీంలో భాగంగా శుక్రవారం మండలంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు పంచాయతీశాఖాధికారులు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు సంబందించి అధికారులకు, పంచాయతీ రాజ్ ప్రతినిధులకు కెపాసిటి బిల్డింగ్ కోసం శిక్షణా కార్యక్రమమని పేర్కొన్నారు. అలాగే మండలంలో ఉపసర్పంచ్‌లు, గ్రామ పంచీయతీ నుంచి ఇద్దరు వార్డు మెంబర్లకు దీనిపై రిఫ్రిషర్ ట్రైనింగ్ ఉంటుందన్నారు.



## గుండ్లకుంట కట్టను పరిశీలించిన తహసీల్దార్



**రామాపురం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
మండలంలోని కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ సుగాలి బిడికి సమీపంలో ఉన్న గుండ్లకుంట కట్టను శుక్రవారం తహసీల్దారు రామాంజనేయులు పరిశీలించారు. ఈ సందర్బంగా గత రెండు, మూడు రోజులు నుంచి కురుస్తున్న వర్షాలకు గుండ్లకుంట చెరువు నిండే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కట్టకు రంధ్రం పడిందని రైతులు ప్రజలు తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే కట్టపైకి వచ్చి కట్టను పరిశీలించారు. అనంతరం ఆయన చెరువులోకి నీరు ఎటు నుంచి వస్తాయని రైతులను అడగగా కొకోనా నుంచి నీరు చెరుకు చేరుతుందని రైతులు ప్రజలు ఆయనకు తెలిపారు. ఈ చెరువు నిండిందంటే కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ చెరువు ద్వారా ఈర్లకుంట, నీలకంఠరావుపేట పెద్ద చెరువుకు నీరు వస్తాయన్నారు. ఈ కట్ట తెగిపోతే సాగు భూములన్నీ బీడుగా అవుతాయని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై అక్కడే ఉన్న ఎంఐ జేఈ మహబూబ్‌బాషాకు కట్ట మరమ్మతులను చేపట్టాలన్నారు. ఈ కట్ట మరమ్మతులు చేపడితే చెరువు కింద ఉండే ఆయకట్ట రైతులు పంటలు సాగు చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఆయన వెంట వీఆర్వోలు నరసింహులు, రాధిక, ఎం.ఐ జేఈ మహబూబ్‌బాషా, రైతులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**కడప లీగల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
కడప నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి సూచనల మేరకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు అందుతున్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంట గది, డైనింగ్ హాలును, స్టోర్ రూం తదితర వాటిని పరిశీలించి తగు సూచనలు చేశారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కడప మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్, హెడ్మాస్టర్లు, వంట సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ సూర్య హైస్కూల్‌కు వాటర్ ఫ్రిజ్ వితరణ

**మైదుకూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



మైదుకూరు పట్టణం కడప రోడ్డు శ్రీ రామ్ నగర్ లోని శివ సూర్య హైస్కూల్ కు బబుల్ ట్యాప్ వాటర్ ఫ్రిజ్(కూల్ ఫ్రిజ్)ను 2000 సంవత్సరం పూర్వ విద్యార్థులు గురువారం వితరణ చేసినట్టు శ్రీ శివ సూర్య హై స్కూల్ పూర్వపు కరెస్పాండెంట్, ప్రభుత్వ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు లింగాల సూర్యనారాయణ రెడ్డి మరియు ప్రస్తుత కరెస్పాండెంట్ యస్ పోతులూరయ్య, యస్ భాస్కర్‌లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలం రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొని ఒకరికి తీవ్రగాయాలు అయిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకొంది. రామసముద్రం, పుంగనూరు రోడ్డులో మినికి సమీపంలో ఎదురెదురుగా వేగంగా రెండు బైకులు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో రామసముద్రం మండల కేంద్రానికి చెందిన గంగరాజు కాలికి తీవ్ర గాయాలు కాగా మరొకరు స్వల్ప గాయాలయ్యాయి. గంగరాజును 108లో పుంగనూరు ప్రభుత్వసుపత్రికి తరలించారు.

## ఆర్టీసి ఉద్యోగుల పనితీరు బేష్

### డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి



అభినందిస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
ఆర్టీసి వన్‌డిపోకు సంబంధించి 2024 సెప్టెంబర్ నెలనందు అత్యధిక ఈపికే సాధించిన కండెక్టర్లను, టీమ్ డ్రైవర్లను శుక్రవారం డిపో ప్రాంగణంలో ప్రసంసించడం జరిగిందని డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. వీరితో పాటు అత్యధిక కేఎంపిఎల్ సాధించిన డ్రైవర్లను, ప్రతిభ కనపరచిన మెకానికల్‌ను, సూపర్‌వైజర్లను అభినందించడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఇష్టపూర్వకంగా పనిచేస్తే ఆర్టీసి సంస్థ లాభాల్లో పయనిస్తొందన్నారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.

## గ్రామీణ ప్రాంతాలు సస్యశ్యామలమే ప్రభుత్వ ఆశయం

**రైల్వేకోడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాలను సస్యశ్యామల చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని రైల్వేకోడూరు రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పలు పంచాయతీల పర్యవేక్షణలో దాదాపు ఒక కోటి పది లక్షలకు సిమెంట్ రోడ్లకు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా రైల్వేకోడూరు మండలంలోని బొజ్జవారిపల్లెలో వైభవంగా సిమెంట్ రోడ్ల భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్క సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం నూతన వరవడితో పలు అభివృద్ధి కార్యక్రమాలన పల్లె పండుగ ద్వారా ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తన తండ్రి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పల్లెని ఆదర్శవంత పంచాయతీగా ఏర్పాటు చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధిని మరిచి బూటకపు ప్రకటనలతో కాలయాపన చేసి ప్రజల ద్వారా చీత్కరణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగార్జున, ఏపీవో ఉమామహేశ్వరరావు, సర్పంచ్ సుబ్బయ్య, వేణుగోపాల్ రెడ్డి, మల్లికార్జునెడ్డి గౌతమ్, కొమ్మ శివ, ఉమ్మడి పార్టీకి చెందిన నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### జెడ్పీ సీఈవో ఓబులమ్మ



చెన్నూరు,అక్టోబర్ 18,ప్రభాతవవార్త :

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ సీఈవో ఓబులమ్మ అన్నారు. ఈ సందర్బంగా ఆమె శుక్రవారం మండలంలోని కొక్కరాయపల్లె గ్రామంలో 13లక్షల రూపాయలతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాజకీయాలకు అతీతంగా అందరూ కలసి కట్టుగా తమ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని ఆమె తెలిపారు. అంతేగాకుండా గ్రామాల్లోని మౌళిక వసతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో బాగంగా ప్రతి గ్రామ పంచాయితీ అభివృద్ధికి నిధులను కేటాయించడమే కాకుండా అక్కడ ఉన్న పనులు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. వచ్చిన నిధులతో గ్రామ ప్రజలు అధికారుల సమన్వయంతో పనులను నాణ్యతగా చేపట్టేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కిరణ్ మోహన్‌రావు, టిడిపి నాయకులు కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ జ్యోతి, సుధాకర్ రెడ్డి, ఆర్డబ్లూ ఎస్ ఏఈ ఉమా మహేశ్వర్ రెడ్డి, పిఆర్ ఏఈ మల్లికార్జున రావు, కార్యదర్శి సివకుమార్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, రాంప్రసాద్, సూర్య, ఐసీడీయస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆయాలకు జీతాలు చెల్లించాలి



పీలేరు, అక్టోబరు 18ప్రభాతవార్తః

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న (స్వీపర్లు) ఆయాలకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలనిపెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రదాన కార్యదర్శి సాంబశివ డిమాండు చేశారు. శుక్రవారం ఆయాల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా సాంబశివ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పాఠశాలలు ప్రారంభం కాకముందే పాఠశాలల గదులు ఆవరణాలను టాయిలెట్లను శుభ్రం చేస్తున్న ఆయాలకు కేవలం రూ.6వేలు ఇస్తూ మహిళా ఆయాల శ్రమను దోచుకుంటున్నారని శ్రమకు తగ్గ జీతాలు లేవని ఏళ్ల తరబడి జీతాలు పెంచకుండా పనులు చేయించుకుంటున్నారని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దష్టిలో ఉంచుకుని పాలక ప్రభుత్వం వేతాలు పెంచి ఆదుకోవాలని కోరారు. ఆయాలకు విద్యాశాఖ జిల్లా స్థాయి అధికారులు గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలని కోరారు. విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో అదనంగా ఆయాలను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో నరసింహులు, వేణుగోపాల్‌రెడ్డి, ఆయాల వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీలక్ష్మీ, యశోదమ్మ, నీలావతి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణే ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య



పీలేరు, అక్టోబరు 18 ప్రభాతవార్తః

వ్యాధుల నివారణే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య తెలిపారు. శుక్రవారం తలపుల పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ నల్లగుట్టలో నిర్వహించిన వైద్యశిబిరం సబ్‌యూనిట్ అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో చేపట్టిన దోమలు, లార్వా నివారణ మందుల పిచికారి కార్యక్రమాలను డాక్టర్ కొండయ్య తనిఖీచేసి మెరుగైన సూచనలిచ్చారు. ప్రస్తుత ప్రతికూల వాతావరణ మార్పుల దష్ట్యా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా దోమల నియంత్రణ, సురక్షిత నీరు, తాజా ఆహారం తరచూ చేతులు శుభ్రత, పరిసరాలు పరిశుభ్రత వల్ల ప్రయోజనాలు గురించి వివరించారు. అంటు వ్యాధులు పట్ల నిర్లక్ష్యం వహించకుండా వ్యాధి సోకిన వెంటనే తక్షణం ఉచిత వైద్యసలహా,సూచనలు చికిత్సలు పొందాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్షణం ఆరోగ్య సమస్యల పట్ల స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వైద్యశిబిరంలో 32మందివ్యాధులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రమేష్‌రెడ్డి, విద్యాసాగర్, హెచ్ఈ కొండయ్య, పర్యవేక్షకులు శ్రీనివాసులు, కుసుమ, ఏఎన్ఎంలు విజయకుమారి, ధనమ్మ, ఆయేషా ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిరాణాదుకాణాలలో మెట్రాలజీ తనిఖీలు



చిట్వేలి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

చిట్వేలి గ్రామంలోని పలు కిరాణా దుకాణాలలో జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ నాగరాజు శుక్రవారం తనిఖీ దాడులు నిర్వహించారు. ప్రామాణిక కొలతలు అసమానంగా ఉన్న రెండు దుకాణాలను గుర్తించామన్నారు. చరో రూ.5వేలు చొప్పున రూ.10వేలు అపరాధ రుసుము విధించామన్నారు. నిత్యావసరాలు అధిక ధరలతో సతమతమవుతున్న తరుణంలో తూనీకలు, బరువు సక్రమంగా లేకుంటే చర్యలు తప్పవని కిరాణా యజమానుదారులను అధికారి నాగరాజు హెచ్చరించారు.

## నేడు భూముల రీసర్వేపై గ్రామ సభ

గోపవరం, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):

మండలంలోని కాలువపల్లి మరియు లక్కవారిపల్లె రెవెన్యూ గ్రామాల పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములు రీసర్వే కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించనున్నట్లు తహశీల్దారు త్రిభువన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా శనివారం కాలువపల్లెలో ఉదయం 10గంటల నుంచి 3 గంటలవరకు స్థానిక గ్రామ సచివాలయంలో నిర్వహిస్తామని, అలాగే లక్కవారిపల్లెలో ఈ నెల 22, 23వ తేదిలలో గ్రామంలోని రామాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున సదరు గ్రామాలలో భూములు కలిగిన రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అద్దాల మరి బ్రిడ్జ్ పై మరమ్మత్తులు

### వర్షానికి దెబ్బతిన్న రోడ్డును పూడ్చిన టిడిపి నాయకులు



చక్రాయపేట,అక్టోబర్ 18 ,ప్రభాతవార్త:

తుఫాన్ ప్రభావంతో అద్దాలమర్రి క్రాస్ వద్ద ఉన్న తాత్కాలిక వంతెన గుంతలు పడి కొట్టుకుపోయే స్థితిలో ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనదారులు మండల ఇన్చార్జ్ మహేశ్వర్ రెడ్డికి దృష్టికి తీసుకరావడంతో వెంటనే దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులు చేపట్టాలని టిడిపి నాయకులను ఆదేశించారు.రెండు రోజులుగా శ్రమించి దెబ్బతిన్న రోడ్డును ట్రాక్టర్లతో మట్టిని తరలించి జెసిబి సాయంతో దెబ్బతిన్న రోడ్డు పనులను పూర్తి చేశారు.దీనితో వేంపల్లి నుండి కదిరి కి వెళ్లే వాహనదారుల రాకపోకలకు సుగుమమైంది.మండల ఉపాధ్యక్షులు ఎద్దుల చంద్ర,శంకర్ రెడ్డి,పట్టం అశోక్ యోగేశ్వర్ రెడ్డి,శ్రావన్ కుమార్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,అమర్నాథ్,పూర్ణ కిషోర్‌లు దగ్గరుండి రోడ్డు పనులను పూర్తి చేశారు.

## టిడిపి నాయకులతో మండల కూటమి నేతలు



చిట్వేలి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యను సీనియర్ నాయకులు అలపాటి రాజాను శుక్రవారం విజయవాడ పార్టీ కేంద్ర కార్యాలయంలో మండల కూటమి సీనియర్ నాయకులు కాకర్ల లారీ సుబ్బరాయుడు, బాలు, రామాంజనేయులు నాయుడులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అవసరాలను, సమస్యలను వారికి వివరించారు. పార్టీ కోసం తాము చేసిన సేవలను వారికి తెలిపారు. పార్టీ అధినేత సీఎం చంద్రబాబునాయుడుతో సంప్రదించి త్వరలోనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు కాకర్ల సుబ్బరాయుడు తెలిపారు. కార్యక్రమంలో కాటూరి నరసింహులు, సింగన హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్రష పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రటరీ కుప్పాల

సిద్దవటం, అక్టోబరు 18, ప్రభాతవార్త:





సిద్దవటం మండలం పాలకొండ్రాయుడి పల్లె గ్రామ నివాసి రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా నూతన బాధ్యతలు చేపట్టిన కడప కమిషనర్ ఆర్డీవో జాన్ ఎర్విన్ పాలపర్తి కడప డీఎస్పీ వ వెంకటేశ్వర్లు అధికారులను కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బాధ్యతలు చేపట్టిన అధికారులకు మర్యాదపూర్వకంగా కలిశామని సిద్దవటం మండల పరిధిలో ఉన్న సమస్యలు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి హరిప్రసాద్ పాల్గొన్నారు.

## సామాన్య ప్రజల ఆరోగ్యాలతో ఆటలు వద్దు



యర్రగుంట్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

సిమెంట్ పరిశ్రమలకు సరఫరా అయ్యే కార్బన్ పౌడర్ నిల్వ కేంద్రాలపై మాజీ మంత్రి సీనియర్ రాజకీయ నేత మైసురా రెడ్డి సోదరులు ఎం.వి రమణారెడ్డి, ఎం.వి శ్రీనివాసులు రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. యర్రగుంట్ల కదిరే వారి పల్లె రైల్వే గేటు క్రాస్ రోడ్డు వద్ద కార్బన్ పౌడర్ నిల్వ కేంద్రాల్లో వర్షం కారణంగా బ్లాక్ పౌడర్ బురదమయంగా మారి గనులకు వెళ్లే రహదారి అసౌకర్యంగా మారింది. ఈ నేపథ్యంలో గనులకు వెళ్లే ఎం.వి రమణారెడ్డి, ఎం.వి శ్రీనివాసులు రెడ్డి ఈ పరిస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనావాసా లకు దూరంగా ఉండాల్సిన లేదా సిమెంట్ పరిశ్రమల్లో కొనసాగాల్సిన నిల్వ కేంద్రం ప్రైవేటి ప్రాంతాలలో కొనసాగించడం ద్వారా ప్రజల ఆరోగ్యాలపై విశ ప్రభావం చూపుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ దగ్గర నిల్వ కేంద్ర నిర్వాహకుడిపై మైసురా సోదరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి తక్షణం స్థావరాన్ని ఖాళీ చేయాలని లేని పక్షంలో ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి చర్యలకు ఉపక్రమిస్తుందని వారు హెచ్చరించారు.

## విపంచిక ఖండ కావ్యావిష్కరణను జయప్రదం చేయండి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

విపంచిక ఖండ కావ్యావిష్కరణను జయప్రదం చేయాలని రచయిత భవానీ శంకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబఖలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక శ్రీ కృష్ణగీతాశ్రమంలో ఆదివారం ఉదయం తాను రచించిన 'విపంచిక' ఖండకావ్యావిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. ఇది తన రెండవ కావ్యమని దేశభక్తి భావాలు, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు తదితర వాటి గురించి వివరించానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెంగల వీరాంజనేయులు, వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మి నరసయ్య, విభాగ సంపర్క ప్రముఖ్ మారెళ్ల మల్లికార్జున రావు, ప్రముఖ కవులు విష్ణుప్రసాద్, డాక్టర్ బుర్రి సుబ్బరాయుడు యాదవ్ తదితరులు పాల్గొంటారన్నారు. సాహితి అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రచయిత జింకా సుబ్రమణ్యం పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ



పెండ్లిమర్రి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని ఎంపీడీవో కార్యాలయం శుక్రవారం జడ్పీ సీఈవో ఓబులమ్మ తనిఖీ చేశారు. అలాగే రికార్డులను పరిశీలించారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలో ఏఈ పీఆర్ ను పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో మ్యాట్ ల్యాబ్ అండ్ అప్లికేషన్స్ అంశంపై వర్క్‌షాప్ నిర్వహణ



రాయచోటి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మ్యాట్ ల్యాబ్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై రెండు రోజుల వర్కుషాపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీసోర్సు పర్సన్లుగా ప్రొద్దుటూరు గౌతమి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినిలు హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్ ప్రారంభోత్సవం సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మ్యాట్ ల్యాబ్ అంశంపై తెలిసిన టెక్నాలజీ అంశాలను మరొక ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు తెలియజేయడానికి విచ్చేసిన గౌతమి కళాశాల విద్యార్థినిలను అభినందిస్తూ ఇంజినీరింగ్ విద్య అభ్యసిస్తున్న సమయంలో ఏదో ఒక అంశంపై సెమినార్, వర్క్‌షాప్ కానీ హాజరై తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించే ప్రయత్నం చేయాలని తద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో 2, 3వ ఏడాది అకడమిక్ ఇంజినీరింగ్ తరగతులలో సిములేషన్ మరియు సిగ్నల్ ప్రాసెసింగ్ ప్రయోగశాలలో విద్యార్థులు నేర్చుకునే వివిధ కీ వర్డ్స్, సింటాక్స్ మరియు ప్రోగ్రామింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ విద్యార్థినిలను కళాశాల యాజమాన్యం మెమెంటోలను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఇన్‌ఛార్జి విభాగాధిపతి చంద్రశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు నెంబరు ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

### - ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి

రాయచోటి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

నెంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలు ప్రమాదాలు, దొంగతనాలు జరిగినప్పుడు సీసీ పుటేజీల ఆధారంగా గుర్తించేందుకు అవకాశం ఉంటుందని ప్రతి వాహనదారుడు నెంబర్ ప్లేట్ అమర్చుకోవాలని వాహనదారులకు ట్రాఫిక్ సీఐ విశ్వనాథ్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డీఎస్పీ కృష్ణమోహన్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాల రికార్డులు, వాహనాలను గుర్తించే నెంబరు ప్లేట్ ఉన్నప్పుడు ప్రమాదాల బారిన పడినా, దొంగతనాలు జరిగినా ఆయా వాహనాలను గుర్తించడానికి సులభతరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై జోసెఫ్‌తో పాటు సిబ్బంది చంద్ర, శేఖర్, మనోహర్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలను పరిష్కరించండి

### నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన కార్మికులు



యర్రగుంట్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

మండల పరిధిలోని డాక్టర్ ఎంవిఆర్ ఆర్‌టిపిపిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం సమస్యలైన గ్రేడ్ చేంజ్, పిఆర్సి ఆర్, సర్వీస్ ఇన్సెంటివ్ పునరుద్ధరించాలని డిమాండ్స్ మీద యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఏపీ ఎలక్ట్రిసిటి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి, యూనియన్ ఆర్టిపిపి ప్రాంతీయ అధ్యక్ష, కార్యదర్శులు రంగయ్య, పుల్లారెడ్డిలు మాట్లాడుతూ గతంలో 2018లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంట్రాక్ట్ కార్మికులకు 100% వేతనాలు పెంచడమే కాకుండా వేతన సవరణ ఆలస్యమైన నెలలకు తరబడి అరియర్స్ కూడ ఇచ్చారని గుర్తు చేశారు. 2022లో జరగాల్సిన వేతన సవరణ 16మాసాలు ఆలస్యంగా 2023 ఆగస్టులో వేతన సవరణ కేసీఆర్‌ను ఇవ్వలేదన్నారు. ఇవ్వకపోవడం వలన ఒక్కొక్క కార్మికుడు సుమారు 1లక్ష రూపాయలు నష్ట పోతున్నారని అన్నారు. ఈ ఈ విశయంలో ప్రస్తుత ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఏపీ జెన్‌కో కాంట్రాక్ట్ కార్మికుల్లో అనేక మంది 15సంవత్సరాల నుండి 20సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని వారు వాపోయారు. అనుభవం కలిగి ఐటిఐ, డిగ్రీ, డిప్లమో విద్యార్హత ఉండి తగిన పాదనతో ఇవ్వకపోవడం వేతనాలు నష్టపోతున్న వారు చాలా మంది అన్యాయం అయిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 సంవత్సరాలుగా పనిచేసిన ఎలాంటి ఎదుగు బడుగు లేని కార్మికులకు గ్రేడ్ చేంజ్ మార్పులు చేపట్టి తగు న్యాయం చేయాలన్నారు. కార్మికుల ససమ్యలను పరిష్కరించకుంటే ఉద్యమ బాట పట్టడానికి వెనుకాడబోమన్నారు. కార్మిక నిరసనకు ఏపీ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి ఎస్.శేఖర్ మద్దతునిస్తూ నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, పవన్, రాజు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాపాడు ఎంపీడీఓగా వీరశేఖర్

చాపాడు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



చాపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వీరశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ నాయుడు మైదుకూరుకు బదిలీపై వెళ్లిపోగా, అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండల ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న వీరశేఖర్ చాపాడుకు బదిలీపై వచ్చారు. ఈ సంధర్భంగా మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలన పోస్టర్ విడుదల



మైదుకూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త:

ఎన్జీవో ఆస్రేటలియా ఏ-21 ది మూమెంట్ ఇండియా ముంబై,గ్రామ జ్యోతి సొసైటీ మదనపల్లి వారి సంయుక్త సహకారం,అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో 19/10/2024 శనివారం మైదుకూరు లో నిర్వహించే "వాక్ ఫర్ ఫ్రీడమ్" కార్యక్రమంలో భాగంగా మానవ అక్రమ రవాణా నిర్మూలన వాల్ పోస్టర్లను మైదుకూరు డిఎస్పి "రాజేంద్ర ప్రసాదా" మరియు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్"సయ్యద్ హసం"కలసి డీఎస్పీ కార్యాలయం నందు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్బంగా డిఎస్పి మాట్లాడుతూ పుట్టిన పసికందు నుండి వయో వృద్దుల వరకు అన్ని రకాల వయసులో వారు అక్రమ రవాణాకు గురవుతున్నారని, బానిసత్వాన్ని అంతచేసినప్పుడే ప్రజలందరూ స్వేచ్చగా జీవించగలుగుతారని చేయి చేయి కలిపి మాన అక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించాలన్నారు. ఎవరైనా మానవ అక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించాలన్నారు.ఎవరైనా మానవ అక్రమ రవాణా గురైతే 1098 మరియు 181 హెల్ప లైన్ నెంబర్ ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వాగ్దానం శివశంకర్, ములపాకు నాగేశ్వర్ రెడ్డి, మోతె ఉపేంద్ర సుబ్బు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు పాల్గొన్నారు.

## బీజేపీ ఫాసిస్ట్ విధానాలకు బాసటగా బాబు, జగన్ ఉన్నారు



జమ్మలమడుగు, అక్టోబరు 18, ప్రభాతవార్త:

స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఎం జిలాన్ల కార్యాలయంలో సీపీఎం కడప జిల్లా 12వ మహాసభలు, కడప నగరంలో డిసెంబరు 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్‌తో కూడిన సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు భారతదేశంలో మొన్న జరిగిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో, నరేంద్ర మోదీ బీజేపీ తన సొంత బలాన్ని పూర్తిగా కోల్పోయిందని మిత్రపక్షాలైన టీడీపీ, జేడీయూ, బాబు, నితీష్‌లపై ఆధారపడి నేడు ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తోందని గుర్తు చేశారు. నాడు ఏపీ సీఎం జగన్‌రెడ్డి అండగా నిలిస్తే నేడు చంద్రబాబు బాసటగా ఉన్నారని ఎద్దేవా చేశారు. మరో వైపు జనసేన పవన్ కల్యాణ్ తన నటన చాతుర్యంతో తిరోగమన విధానాలైన ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ బీజేపీ, సనాతన ధర్మం పేరిట మళ్లీ దేశంలో రాష్ట్రంలో మతవ్యవస్థను కుల వ్యవస్థను, వర్ణ వ్యవస్తను చూపిస్తే ప్రజలు సహించరన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సీపీఎం, కడప జిల్లా 12వ మహాసభలు, కడప నగరంలో 2024 డిసెంబరు 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుబ్బమ్మ, రామ్మోహన్, మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులు తోడ్పడాలి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌పిఓ లక్ష్మీపతి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధికి సర్పంచులు తోడ్పడాలని డిఎల్‌డిఓ లక్ష్మీపతి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక సభా సభవంలో ఎంపిడిఓ జి.రెడ్డయ్య ఆధ్వర్యంలో జరిగిన ఆర్‌జిఎస్‌ఏ రీ ఫ్రెషర్ శిక్షణా కార్యక్రమం గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా డిఎల్‌డిఓ హాజరైయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తాగునీరు, వీధి లైట్లు, డ్రైనేజీల సమస్యలపై ఆరాతీసి వాటిని పరిష్కరించాలన్నారు. 73వ రాజ్యాంగ సవరణ 1994లో చట్టం అమలులోకి వచ్చినప్పటి నుంచి గ్రామ పంచాయతీ సమావేశాలను పర్యవేక్షించి పేదరికం, ప్రజా ఆరోగ్యం, జీవనోపాధి కల్పన, పారిశుధ్యం, ఘన వ్యర్థ పదార్థాలను తొలగించడం లాంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఉషారాణి, పంచాయాతీ సెక్రెటరీ సుదర్శన్‌రెడ్డి, మల్లిఖార్జునరరెడ్డి, సర్పంచులు చెంద్రాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సురేష్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## మురుగుతో ప్రజల ఇబ్బందులు

తొండూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త ః



మురుగునీరు ఇంటి ముందు నిల్వ ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దుర్గంధంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇంటికి ఆనుకుని మురుగు కుంట ఉంటే ఎలా భరించగలమని తొండూరు మండల పరిధిలోని బూచుపల్లె గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం అయితే ఇక్కడ నుండి వచ్చే దుర్వాసన, దుర్గంధంతో దోమల బెడద తీవ్రంగా ఉండడంతో విషజ్వరాలు వస్తాయని ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా ప్రయోజనం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీటి సమస్యను శాశ్వతంగా నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పంచాయతీవారు స్పందించాలి మరి...

పీలేరు, అక్టోబరు 18 ప్రభాతవార్తః

పట్టణంలోని యర్రమరెడ్డి గుట్ట మార్గంలో మేకలవాని కాలువ, శంకరాపురం , అయ్యపునాయుని చెరువు కింద పొలాలకు వెళ్లే ప్రజలు రైల్వే బ్రిడ్జి కింద వెళ్లాల్సి ఉంది,. కానీ ఆబ్రిడ్జి కింది మార్గంలో యర్రమరెడ్డిగుట్ట ఏరియకు చెందిన మురుగునీరు ఆబ్రిడ్జి కిందనే వెళుతుంది. దానికి సరైన కాలువ లేక పందులు దొర్లుతూ ఆదారిని వెళ్లే ప్రజలు, వాహనాలకు చాలా ఇబ్బందిగా ఉంది. పంచాయతీ వారు చొరవ తీసుకుని బ్రిడ్జి కింద కాలువ ఏర్పాటు చేసి మురుగునీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

